ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

గిన్నిస్ రికార్డుల దిశగా తెలంగాణ



WEDNESDAY 1ST OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 183 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 1 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 183 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### 80లక్షల ఎంటీ ధాన్యం

# సేకరణకు సిద్ధం

తెలంగాణలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి రికార్డు స్థాయిలో ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు, గతేడాది 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిన ప్రభుత్వం ఈ సారి 80 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు సిద్ధమవుతోందని. రైతుల కష్టానికి తగ్గ ప్రతిఫలం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని వనరులను సమీకరించుకుంటోందని ఆయన చెప్పారు.

మంత్రివర్యులు పేర్కొన్న ప్రకారం, ప్రతి క్వింటాకు రూ. 2,389 కనీస మద్దతు ధర చెల్లించబడుతుంది. దీని ఆధారంగా 80 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు దాదాపు



### లక్షమంది ప్రభుత్వ ఉద్యోగుల

# తొలగింపు!

అమెరికా చరిత్రలోనే అత్యంత పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగులను తొలగించే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రామ్ ( అమల్లోకి రావడంతో, లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిలో ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కింద ఇప్పటికే అన్ని ఎంప్లాయిస్‌కి నోటీసులు, ఈమెయిల్స్ పంపి, విధించిన గడువు నిన్నటితో ముగిసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ గడువు ముగిసిన నేపథ్యంలో, దాదాపు లక్ష మంది ఉద్యోగులు తప్పనిసరి పరిస్థితుల్లో రాజీనామా చేయనున్నట్లు అంచనా. ప్రభుత్వం ఈ ప్రక్రియను



### అక్టోబర్ 2న మద్యం, మాంసం

# దుకాణాల బంద్

### దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్



హైదరాబాద,సెప్టెంబర్30:
మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని




# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

### ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
### డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
### నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,సెప్టెంబర్30:**
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై



### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# క్రికెటర్ తిలక్ వర్మ



ఆసియా కప్ 2025 ఫైనల్‌లో అద్భుత ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచిన యువ క్రికెటర్ తిలక్ వర్మ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగింది.

సీఎం అభినందనల తిలక్ చేతుల మీదుగా క్రికెట్ బ్యాట్ బహుమతి
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, తిలక్ వర్మను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చినందుకు సత్కరించారు. గుర్తుగా తిలక్ వర్మ తన

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

### మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
### బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్,సెప్టెంబర్30:**
బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు



# ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్

### ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు
### ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ వివరణ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్30:**
రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

## 80లక్షల ఎంటీ ధాన్యం సేకరణకు సిద్ధం

రూ.20,000 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు. అదనంగా రైతులకు బోనస్ చెల్లింపులు, ధాన్యం రవాణా, నిల్వ మరియు ఇతర నిర్వహణా ఖర్చులు కలిపి మొత్తం వ్యయం రూ. 24,000 నుండి రూ.26,000 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక పరంగా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ మొత్తం ఖర్చు చేయడానికి ప్రభుత్వం వెనుకాడదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ స్థాయి సేకరణను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్రం సహకారం అత్యవసరం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రవాణా, గిడ్డంగి సౌకర్యాలు, చెల్లింపుల సమయపూర్వకత వంటి అంశాలలో కేంద్రం మద్దతు అవసరం ఉందని తెలిపారు. రైతుల ఆదాయం పెరగడంలో ధాన్యం సేకరణ కీలక పాత్ర పోషిస్తుందని, ఈ ప్రయత్నం ద్వారా రాష్ట్రంలోని వ్యవసాయరంగానికి ఊతమిస్తామని మంత్రి నొక్కి చెప్పారు. దీంతో తెలంగాణలో వ్యవసాయరంగం మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు.

## గిన్నిస్ రికార్డుల దిశగా తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం బతుకమ్మ పండుగను ప్రపంచ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నంలో మరో అడుగు ముందుకు వేసింది. ఒకేసారి 10 వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరిగి పాటలు పాడుతూ పాల్గొనే కార్యక్రమం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

ఈ వేడుకలు సరూర్‌నగర్ మున్సిపల్ స్టేడియంలో సోమవారం సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 66.5 అడుగుల ఎత్తైన ప్రత్యేక బతుకమ్మను సిద్ధం చేశారు. పర్యాటకశాఖ ఎండీ వల్లూరి క్రాంతి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ పంకజా సహా పలువురు అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రముఖుల హాజరుతో సందడి

ఈ భారీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్కతో పాటు పలువురు మహిళా ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఇప్పటికే పోలీసు శాఖ విశాలమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎల్బీనగర్%-%దిల్‌సుఖ్‌నగర్ రూట్లలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తోంది.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య



రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్దిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ

ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్దంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

వాషింగ్టన్,సెప్టెంబర్30: హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు

డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్‌స్టలెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.



# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# క్రికెటర్ తిలక్ వర్మ

ఆటకు ఉపయోగించిన బ్యాట్‌ను బహుమతిగా ముఖ్యమంత్రికి అందజేశాడు.

క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కూడా హాజరు

తిలక్ వర్మతో పాటు తెలంగాణ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తిలక్ ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడన్న విషయం తెలిసిందే.

బతుకమ్మ వేడుకలపై సీఎంను కలిసిన జూపల్లి కృష్ణారావు

ఇదే కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు(%జీబజూఖశ్రీశ్రీఎ ఖతీఅంష్ట్రఅఖ ఠఖశీ%), ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మరియు టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రెండు గిన్నిస్ రికార్డులు సాధించిన తెలంగాణ బతుకమ్మ

ఈ కార్యక్రమంలో అతిపెద్ద బతుకమ్మ, మరియు అతిపెద్ద జానపద నృత్యం అనే రెండు వేర్వేరు విభాగాల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఇది తెలంగాణ సాంస్కృతిక సంపదను ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టంగా నిలిచింది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్

పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్



హైదరాబాద్,సెప్టెంబర్30: రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## లక్షమంది ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు!

వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించడంతో, ఫెడరల్ సర్వీసులలో భారీ స్థాయిలో ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది. కొంతమంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించినా, మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా పరిపాలనా రంగంలో తీవ్ర ప్రభావం పడనుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగింపుకు ట్రంప్ కీలక ప్రణాళిక

ట్రంప్ ఈ నిర్ణయంతో అమెరికాకు ఏటా సుమారు 28 బిలియన్ల డాలర్ల ఆదా జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆయన వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, పెద్ద ఎత్తున ఫెడరల్ ఉద్యోగుల తొలగింపులు సేవా ప్రమాణాలను దెబ్బతీయవచ్చనే భయం వ్యక్తమవుతోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా మౌలిక వసతులు, ప్రజా సేవలు మందగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా ఈ చర్య అమెరికా పరిపాలనపై దీర్ఘకాలిక ప్రభావం చూపనుంది.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి.

## రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పీటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పీటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పీటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పీటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పీటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పీటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పీటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో విజయం మనదే





**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన చంద్రుగుండలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ కళ్యాణమండపంలో దారం గోవింద రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల సన్నాహక సమావేశానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిలధులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీల అమలతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడ అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి యావత్ తెలంగాణను మోసం చేసిన బిఆర్ఎస్, కేంద్రం నుండి నిధులు కేటాయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్న బీజేపీ లను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పీటిసి, ఎంపీటీసీ మరియు గ్రామ పంచాయతీ) నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు మరియు ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిషితంగా పరిశీలించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అన్ని పార్టీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు.




ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికులకి లాభాల బోనస్ లో 5500 సత్వరమే ఇవ్వాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన చాలీచాలని బోనస్ 5500 వెంటనే కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జీతాలు వెంటనే చెల్లించాలని ప్రకటించిన బోనస్ వెంటనే కార్మికుల ఖాతాలో వేయాలని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 20000 ఇవ్వాలని పోరాటం చేస్తున్నప్పటికీ అట్టి విషయాన్ని పెడచెవిన పెడుతున్న యాజమాన్య, ప్రభుత్వ వైఖరి సరైనది కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ పట్ల గౌరవం లేకపోవడంతో వారి శ్రమను గుర్తించకపోవడం వల్ల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన 5500 బోనస్సు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## గెలుపు ఆనందాన్ని ఇస్తే ఓటమి మళ్లీ ఎలా గెలవాలో నేర్పిస్తుంది ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం పొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో మంగళవారం, భారత్ పెద్దపల్లి జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్ వంటి విభిన్న క్రీడలు నిర్వహించారు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, రెండు మండలాల నుంచి వచ్చిన ప్రతిభావంతులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రీడాకారుల ఉత్సాహభరిత ప్రదర్శన పాఠశాల వాతావరణాన్ని క్రీడా మైమరచికతో నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ గుజ్జుల కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువత జీవనంలో క్రమశిక్షణ, ఆరోగ్యం, పట్టుదల పెంచుతాయని పేర్కొన్నారు. స్థానిక ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు ఓటములు సహజమేనని గెలుపు ఆనందాన్ని నింపితే ఓటమి మళ్లీ ఎలా గెలవాలో నేర్పిస్తుందని అన్నారు అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బ్లాక్ లెవల్ మెంబెర్ మహేష్, వ్యాయమ ఉపాధ్యాయులు వేల్పుల హరికృష్ణ, కోతిరెడ్డి రాజేందరరెడ్డి,కోతిరెడ్డి,ప్రశాంత్ రెడ్డివిద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ మానసికత, సామూహిక దృఢత్వం పెంపొందించడంలో ఆదర్శనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

చింతూరు నుండి హర్యానాకు హెచ్ ఆర్ 33 బి 6330 కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం దగ్గర వాహన తనిఖీలు మొత్తం నలుగురిలో ఒక నిందితుణ్ణి పట్టుకొని అట్టి కారులో నుండి నిందితుని వద్ద నుండి 204.930 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా,లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టుకోవడం జరిగిందని పాల్వంచ సీఐ సతీష్ వివరాలను వెల్లడించారు.పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ నకు తరలించడం జరిగింది.

స్వాధీన పరుచుకున్నవి:

204.930 కిలోల గంజాయి విలువ %=o%. 1,02,46,500/- మారుతి . హెచ్ ఆర్ 33 బి 6330,ఒక సెల్ ఫోన్.

నిందితుల వివరాలు

1. సంజీవ్ కుమార్ తండ్రి జయ భగవాన్, కార్ డ్రైవర్, కురుక్షేత్ర హర్యానా.

పరారీలో ఉన్న నిందితుల వివరాలు2. ప్రిన్స్ కుమార్3. ప్రధాన్ కారా4. లఖన్ హంతాల్

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

### పదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సై రాజేందర్ ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ ఎస్బి ఎస్సై రాజేందర్ గారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సైగా పనిచేస్తూ ఈ రోజుతో పదవీ విరమణ పొందారు.43 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన రాజేందర్ గారి సేవలు ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 43 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన రాజేందర్ గారు ఎస్పీ గారికి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

**సింగరేణి సి అండ్ ఏండిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సి అండ్ ఏండిని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముందుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫిసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిథిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాదాలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాదాల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి



సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు ఉత్సావాలు దోహదపడతాయి







**పేదవర్గాలను పండుగల సంతోషంలో భాగస్వామ్యం చేద్దాం**
**అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/30 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

పండుగ ఉత్సావాలు యువతను సన్మార్గంలో నడిపించేందుకు, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ, పరిసర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించి మంటపాల్లో ప్రేత్యేక పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాపితంగా మహిళలు బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుపుకున్నారని, అదేస్థాయిలో దసరా ఉత్సావాలు, జమ్మిపూజ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సావాల నిర్వహణ భాధ్యతను యువత నిర్వహించడం అభినందనీయమని, గంతంకంటే రెట్టింపు ఉత్సాహంతో గణేష్, దేవీశరన్నవరాతి ఉత్సావాలు జరుగుతుండడం శుభపరిణామమని అన్నారు. పండుగ ఉత్సావాల్లో, సంతోషంలో పేదవర్గాలను భాగస్వామ్యం చేసేందుకు ఉన్నతవర్గాలు ముందుకు రావాలని సూచించారు. ఉత్సావాలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ఆకలితీర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, గడ్డం ప్రభాకర్, సతీష్ బాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు



**తాజాగా మరో రూ.1420 పెరుగుదల**
**లక్షా 61వేలకు చేరిన కిలో వెండి**

హైదరాబాద్,సెప్టెంబర్30: 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్దాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.



# ఆ పదిమంది ముమ్మాటికీ పార్టీ మారారు: పల్లా

హైదరాబాద్,సెప్టెంబర్29: తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వాయిదా వేయలేని ఉత్కంఠ కొనసాగుతోంది. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం బహిరంగంగా వెల్లడైన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేల ఫిర్యాదు నేపథ్యంలో స్పీకర్‌కు ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ విచారణ చేపట్టారు.విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల తరుపున వచ్చిన అడ్వకేట్‌లు వివరణ ఇవ్వడంలో తిమ్మిని బమ్మిని చేసేందుకు ప్రయత్నించారని, అసంబద్ధ ప్రశ్నలు వేస్తున్నా బిఆర్ఎస్ నేతలు ఓపికతో సమాధానాలు ఇచ్చారని పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. నిస్సందేహంగా 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరలేదని వారు చెబుతున్నారు, కానీ పార్టీ మారి అధికారాన్ని అనుభవిస్తున్నారని స్పష్టంగా చెప్పాం అని ఆయన చెప్పారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలను డిస్క్వాల్గి÷ చేయాలనే దిశగా చర్యలు తీసుకుంటామని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అక్టోబర్ 1న అడ్వకేట్‌లు ఫిరాయింపు ఎమ్మెల్యేల అడ్వకేట్ లను క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు.



# సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

## శివారులో భారీగా గంజాయి పట్టివేత
## 6కోట్ల విలువ ఉంటుందని అంచనా

హైదరాబాద్,సెప్టెంబర్30: మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. ఆఅట వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డిసిఎంను తనిఖీ చేయగా..

ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆఅటను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జిల్లా కలెక్టర్ ను కలిసిన**
**ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది**

**ఖమ్మం సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**



ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఏర్పాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
## లండన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**లండన్,సెప్టెంబర్29:**

పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో కవిత ముఖాముఖి మాట్లాడారు. 20 ఏళ్లు భారత రాష్ట్ర సమితి కోసం కష్టపడ్డాను. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుంది. వారివల్ల కోట్లాది మంది బాధపడొద్దన్నదే నా తపన. పార్టీలో చీలికలు రావొద్దని ఎంత ఇబ్బందైనా తట్టుకొని నిలబడ్డాను. పార్టీలో చాలా అవమానాలు ఎదురయ్యాయి. నా ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో భారాస

ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంపై స్పష్టమైన ఆలోచన ఉంది. తప్పనిసరిగా నాకు అవకాశం వస్తుంది. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ. అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తోంది. భాజపా డీఎన్‌ఏ నాకు సరిపడదన్నారు. విషయం ప్రజల్లోకి వచ్చిన తర్వాత వాటిపై స్పందించకపోతే తప్పవుతుంది. అందుకే మాట్లాడాల్సి వచ్చింది. పార్టీ నన్ను వద్దనుకుంది కాబట్టే.. పార్టీ ఇచ్చిన పదవిని వద్దనుకున్నాను. నిర్ణీత నమూనాలో రాజీనామా చేశాను. ఛైర్మన్ ఎందుకు ఆమోదించడం లేదో తెలియదు. నేను ఈ పరిస్థితికి రావడానికి అవతలి వాళ్లే కారణం. కష్టమవుతుందని తెలిసినా.. కేసీఆర్ బిడ్డగా ధైర్యంగా పంథాను ఎంచుకుంటాను. జైలు జీవితం నాలో అనేక మార్పులు తీసుకొచ్చింది. సమూలంగా మార్చేసింది. నిజమైన మార్పు కోసం తెలంగాణ ఉద్యమకారులు ఒక్కటై పని చేయాలని కవిత అన్నారు. ఇదిలావుంటే

తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ పండుగ ఎల్లలు దాటింది. తెలంగాణలోనే కాకుండా పలు దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలుగువారు. వివిధ పనిల నిమిత్తం విదేశాల్లో ఉంటున్నప్పటికీ మూలాలు మర్చిపోకుండా తెలంగాణ సంస్కృతి, వైభవాన్ని చాటుతూ కెనడా, అమెరికా, ఖతర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లోని తెలుగు ప్రజలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది లండన్‌లో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. లూటన్ సిటీలో ఉంటున్న తెలుగు ప్రజలు లూటన్ తెలుగు అసోసియేషన్ (ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ,

పూలను పూజిస్తూ, గౌరమ్మను ఆరాధించారు ఆడబిడ్డలు. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. బతుకమ్మలను పేర్చినవారందరికీ అసోసియేషన్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఎంతో ఆనందభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.



# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది

## – జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
## స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-30 అక్షరం న్యూస్** పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. టర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. ్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్సులు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారు ాలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని,ోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి – పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, %ఞూా%

# లిపదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపికలు అంద చేసిన అడిషనల్ డిసిపి అడ్మిన్

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి : అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీస్ శాఖ లో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహేచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ గారు మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తిం చడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పూల వ్యర్థలను గౌతమి నగర్ కంపోస్టుకు తరలించిన మున్సిపల్ సిబ్బంది





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

బతుకమ్మ పండుగ సందర్భంగా కొంతమంది మహిళలు రోడ్డు డివైడర్లపై బతుకమ్మలు నిమజ్జనం చేశారు. కొంతమంది రోడ్డు ఐలాండ్ లో కూడా బతుకమ్మలు నిమజ్జనం చేశారు. దీంతో రోడ్డు పొడవు నా బతుకమ్మల పూలతో నిండిపోయాయి. దాంతో రామగుండం నగరపాలక సంస్థ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. దస్వచ్చతా హీ సేవా లో భాగంగా మంగళ వారం పూల వ్యర్థాలను గౌతమి నగర్ లోని క%శీ%పోస్ట్ యార్డ్ కు రామగుండం నగర పాలక సంస్థ తరలించింది. కంపోస్ట్ యార్డ్ లో వీటిని సేంద్రీయ ఎరువుగా మార్చనున్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ఆకెనపల్లి గ్రామం లో దుర్గామాత మండపం వద్ద సుధాకర్ ఆధ్వర్యంలో అన్నదానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీ దుర్గా భవాని యువసేన వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆకెనపల్లి గ్రామంలో దుర్గ భవాని మాత మండపం వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె సుధాకర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భవాని స్వాములు మరియు గ్రామ ప్రజలు,భక్తులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా మండపం వద్ద వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నారు. రోజు ప్రత్యేక పూజలు ప్రజలు గ్రామస్తులు హాజరవుతున్నారు.

# పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి.

## కాస్తులో ఉన్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్ )**

పెద్దగూడూరు మండల కేంద్రంలో సిపిఎం పోడు రైతుల విస్తృత సమావేశం జనగం వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని హాజరై మాట్లాడుతూ. సాగు చేస్తున్న పోడు భూములకు ప్రభుత్వాలు హక్కులు కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో తరాల నుండి సాగు చేస్తున్న రైతులకు ఏలాంటి హక్కులు లేక పోవడం వల్ల పోడు రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుండి అందవలసిన రైతు బంధు,రైతు భీమా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన రాయితీలు అందడంలేదని వారు విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పట్టాదారు పాసుబుక్కులు లేనందున అమ్ముకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కాస్తులో ఉన్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోడు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, గూడూరు,కొత్తగూడ,గంగరం ఆర్గనైజర్ నక్క సైదులు,పోడు భూముల సాధన కమిటీ నూతన కన్వీనర్ జనగం వీరస్వామి గారి తో పాటు 18 మంది తో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు దుర్గం సమ్మయ్య లక్ష్మయ్య మురళి రామటెంకి రామచంద్రయ్య లక్మయ్య ,జనగాం సురేష్ శోభన్ బాబు జాడి రాజ్ కోటి ,రమేష్,భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు,ప్రశాంత్,మల్లేష్, చంటి,సుమలత,వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

## .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిస్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పౌలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. లిడిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,లి స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ %డ% పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో%రాజ్రూ% రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్‌బీ**

మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# అమ్మవారి స్మరణలో భవాని దీక్షాపరులు

## భవాని స్వాములకు అన్నప్రసాద వితరణ - ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, వ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులు అన్న ప్రసాదం( బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్థానికులను, భక్తులను పలకరించారు. భవానీ దీక్షాపరులకు స్వాగతం పలికారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షా పరులు శ్రీ కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మిరాయి బతుకమ్మ

## సంప్రదాయం మరియు సాంకేతికత కలిసిన అద్భుతం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్**

ట్రినిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ, పెద్దపల్లి ఆటోనోమౌస్ విద్యార్థులు తెలంగాణ సంస్కృతి ప్రతీక అయిన బతుకమ్మను ఇంజనీరింగ్ ఆవిష్కరణతో కొత్తగా ఆవిష్కరించారు మంగళవారం రోజున ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆర్ అండ్ డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మాజీ ఎమ్మెల్యే మరియు ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి మరియు వారి సతీమణి పుష్పలత వారికి మిరాయి బతుకమ్మను అందించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు నూతన ఆవిష్కరణలో భాగంగా సాధారణంగా ఖరీదైన పూలు, రంగులు వాడే బతుకమ్మలకు బదులుగా మా మిరాయి బతుకమ్మను పర్యావరణానికి మేలు చేసే విధంగా రూపొందించారని. చిన్న అరడునో ప్రోగ్రామ్ సహాయంతో ఇది చప్పట్లు కొట్టగానే వెర్షన్ 2 స్పందించి తన పనిని చేస్తుంది, సంగీతం కూడా ప్లే అవుతుంది ఇది ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ ప్రోగ్రామింగ్ యొక్క నిజ జీవిత వినియోగాన్ని చూపించే అద్భుతమైన ఉదాహరణ అని అన్నారు ఈ వినూత్న ఆవిష్కరణ అందరినీ ఆకట్టుకుంది సాంప్రదాయ సౌందర్యాన్ని కాపాడుతూ సాంకేతికతతో కొత్త ఆవిష్కరణ ఎలా సాధ్యమవుతుందో చూపించింది ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ మేము గర్వంగా ప్రకటిస్తున్నాము ఈ ట్రినిటీ మిరాయి బతుకమ్మను భారత ప్రభుత్వానికి పంపించబోతున్నామని తెలంగాణ సంప్రదాయం పర్యావరణహితం మరియు ఇంజనీరింగ్ సృజనాత్మకతను జాతీయ స్థాయిలో ప్రతినిధ్యం వహించడానికి దోహదపడుతుందని తెలిపారు ఈ సందర్భంగా తమ యొక్క బతుకమ్మని పెద్దపల్లి ట్యాంక్ బండ్ మరియు రైల్వే స్టేషన్ హనుమాన్ టెంపుల్ నందు ప్రదర్శించడం జరిగిందని దానిని చూసిన మహిళలు ఆకర్షించడం జరిగిందని మరియు వారు దాని గురించి తెలుసుకొని ఫోటోలు దిగడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కృషి చేసిన ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ అశోక్ కుమార్ ప్రభాకర్ మరియు విద్యార్థులు ఆక్య చరణ్ తదితరులను అభినందించారు

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్‌బీ**



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల వెంకటయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**

కొత్త గూడమండలంలోని జంగవాని గూడెం ( రాంపూర్ ) మాజీ ఉప సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ వారి తండ్రి కంచర్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేసి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు కుటుంబానికి ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలిపారు రాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు గ్రామ కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుడి గంటలు మాయం

## – 30వేల విలువ చేసే ఇత్తడి గంటలు చోరీ

**కరీంనగర్/ఇల్లందకుంట/ సెప్టెంబర్30/ అక్షర న్యూస్:**



ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ తెలిపారు. మంగళ వారం ఉదయం గీతా కార్మికులు ఎల్లమ్మ ఆలయం కు పూజ కోసం వెళ్లగా ఆలయంలో ఉన్న 30వేల విలువ చేసే రెండు ఇత్తడి గంటలు కనిపించడం లేదని అన్నారు. గౌడ సంఘ సభ్యులతో కలిసి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతం లో కూడా మూడు సార్లు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందని చోరీ చేసిన వారికి కనుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ వీరయ్య, నాగపూరి సంపత్, పరకాల విజయ్, నెరేళ్ళ వెంకట రాజ్యం, మోటాపోతుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతలకు పాలాభిషేకం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 30/కేసముద్రం :**



–కేసముద్రం మండలానికి సర్కిల్ ఆఫీస్ మంజూరైన సందర్భంగా నేడు కేసముద్రం మండల కేంద్రంలో పొట్టిశ్రీ రాములు సెంటర్ నందు బానసంచాలు కాల్చి సర్కిల్ ఆఫీస్ మంజూరుకు కృషి ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు,ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్,మాజీ సర్పంచులు సాంబయ్యా,భూక్యా శ్రీను,సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,ఓలం కృష్ణమూర్తి,మాజీ ఉప సర్పంచ్లు పోలేపాక నాగరాజు,బానోత్ వెంకన్న, రఫీ,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,సమ సుధాకర్,మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,పోకల శ్రీనివాస్,ఎండీ తాజోదీన్,ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్,కమల్,నయీం,పరకాల కుమార్,భూలోక్ రెడ్డి,అల్లం నిరంజన్,నరేష్,బన్నిశెట్టి వెంకటేష్,ఎలందేర్,విక్కి,ప్రభు ఆంగోత్,బాల,మామిడిశెట్టిమల్లయ్య,ఉప్పలయ్య,ఉప్పునూతల శ్రీను,తోట అఖిల్,తరాల వీరేష్,కొట్టే రాకేష్,బాధ్య, ముజ్జు షేక్,పాల ముకేష్,హరి కృష్ణ, ఎండీ సమీర్,అభి, కొల్లూరు శ్రీనివాస్,దుశాంత్,నేతాజీ, దీపక్,బలు,తోట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి బాటలో నడుస్తుందంటే పాలకవర్గం రైతుల సహకారంతోనే సాధ్యమైంది

## – సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:**



జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 84వ సాధారణ సర్వసభ సమావేశం అధ్యక్షులు పొనగంటి సంపత్ అధ్యక్షతన సీడ్ ప్లాంట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ మన సంఘం ఈరోజు అభివృద్ధి బాటలో ఉంద%శీ%టే దానికి కారణం సంఘ సభ్యులు, రైతులు అని అన్నారు.రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3శాతం వడ్డీ రాయితీ వర్తించునని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశానికి సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి, మురుపాయల తిరుపతిరావు, పోల్సాని లింగ రావు, గుజ్జు రాజశేఖర్ రావు, బిట్ల రమాదేవి, పోతుల సమ్మయ్య, కుమార్ ,తక్కలపల్లి రాధిక, ఎజ్జ తిరుపతి, పింగిలి శ్రీలత, మర్రిపల్లి రాజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షం..



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

భాగ్యనగర వాసులకు బిగ్ అలర్ట్. మరికాసేపట్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు వాతావరణ అధికారులు ప్రకటించారు. సరిగ్గా రాత్రి 8 గంటల నుంచి 10 మధ్య వర్షం దంచికొట్టనుందని తెలిపారు. ముఖ్యంగా నగరం పరిధిలోని కూకట్‌పల్లి, మియాపూర్, శేరిలింగంపల్లి, ఖుత్బుల్లాపూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు, లింగంపల్లి, గచ్చిబౌలి, గాజుల రామారం, చందానగర్, అమీన్‌పూర్, బీరమ్‌గూడ నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం పడనున్నట్లు పేర్కొన్నారు. 8.15 నుంచి 10 గంటల మధ్య వర్షం కురుస్తుందని పేర్కొన్నారు.మేఘావృతమైన ఆకాశం..గత కొద్ది రోజులు సాయంత్రం అయితే చాలు వర్షం దంచి కొడుతోంది. పగలంతా ఎండగా.. సాయంత్రం అయితే చాలు వాతావరణం చల్లబడిపోతోంది. ఇక భారీ వర్షాల కారణంగా మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో నగర ప్రజలకు జీహెచ్‌ఎంసీ అధికారులు అలర్ట్ జారీ చేస్తున్నారు. అవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం భారీ వర్షం కారణంగా ముగ్గురు వ్యక్తులు గల్లంతైన విషయం తెలిసిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అధికారులు సైతం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇకపోతే.. వరుస వర్షాల కారణంగా నగరంలో రోడ్లన్నీ పాడైపోతున్నాయి. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# నీటి సరఫరా బంద్..



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

నగరంలోని కొన్ని ప్రాంతాలకు సెప్టెంబర్ 24 (బుధవారం)న నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. మంజీరా ఫేజ్–2 నీటి ప్రాజెక్టులో లీకేజీలు వస్తుండటంతో వాటిని బిగించేందుకు మరమ్మతులు చేస్తున్నారు. కలబ్‌గూర్ నుండి హైదర్‌నగర్ వరకు పంపింగ్ మెయిన్‌లో పెద్ద లీకేజీలు ఉన్నాయని వాటర్ బోర్డు (%ఎవీఔూదీ%) తెలిపింది. ఈ నేపథ్యంలోనే 24 గంటల పాటు మరమ్మతులు జరగనున్నాయని వెల్లడించింది. అందువల్ల పలు ప్రాంతాలకు నీటి సరఫరా బంద్ కానున్నట్లు పేర్కొంది.నీటి సరఫరా ఆగే ప్రాంతాలు ఇవే:ఆర్సీపురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనగూడ, మియాపూర్, బీరంగూడ, అమీన్‌పూర్, బల్క్ వాటర్ కనెక్షన్లు, ఆఫ్ టేక్ పాయింట్లు, ఎర్రగడ్డ, %వా=% నగర్, అమీర్‌పేట్, %ఖూఎదీ% కాలనీ, కూకట్‌పల్లి, భాగ్యనగర్ కాలనీ, ప్రగతినగర్. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని %ఎవీఔూదీ% సూచించింది.

# 3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?



పస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల)ను యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేటు)ను తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు.. యూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యాపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.

# బిజినెస్

## రోజంతా ఒడుదొడుకుల్లో సూచీలు.. 19,400 దిగువకు నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికాతో పాటు దేశీయ ద్రవ్యోల్బణ గణాంకాలు, ఐటీ సంస్థల త్రైమాసిక ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఆఖర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 19,400 మార్కు దిగువన ముగిసింది. ఐటీ, మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం 65,759 వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా ఒడుదొడుకులకు లోనైంది. చివరికి 223.94 పాయింట్ల నష్టంతో 65,393.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 55.10 పాయిట్ల నష్టంతో 19,384.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.23గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగియగా.. ఐటీ, మెటల్, బ్యాంకింగ్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 శాతం పన్ను విధించేందుకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో దేశీయ గేమింగ్ కంపెనీలైన డెల్టా కార్ప్, నజారా టెక్నాలజీస్ షేర్లపై ప్రభావం పడింది. డెల్టా కార్ప్ షేర్లు ఓ దశలో 28 శాతం క్షీణించగా.. చివరికి ఎన్‌ఎస్‌ఈలో 23.19 శాతం నష్టంతో రూ.189.50 వద్ద ముగిసింది. నజారా టెక్నాలజీస్ షేర్లు సైతం ఇంట్రాడేలో 7 శాతం మేర క్షీణించింది. చివరికి 2.55 శాతం నష్టంతో రూ.688.45 వద్ద ముగిసింది.

## ఆస్తి అమ్మితే వచ్చే లాభాలపై.. పన్ను ఆదా ఎలా?




సాధారణంగా ఆస్తుల కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉంటాయి. సాధారణంగా స్థలం, ఇల్లు లాంటి ఆస్తులను.. వాటి కొనుగోలు ధరకన్నా లాభానికి అమ్ముతుంటారు. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం ప్రాపర్టీని అమ్మడం ద్వారా వచ్చే లాభాలు.. కాలవ్యవధిని బట్టి మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటాయి. మీరు ఒక ఆస్తిని విక్రయించినట్లయితే వచ్చే మూలధన లాభాలపై ఆదాయపన్ను శాఖ విధించే పన్ను భారీగానే ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం ఒక వ్యక్తి దీర్ఘకాలిక మూలధన లాభాల ద్వారా పన్నును ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆస్తి అమ్మకంపై పన్నును ఎలా నివారించొచ్చు? ఎలా తగ్గించొచ్చు? అనేది ఇప్పుడు చూద్దాం..ఆస్తిని అమ్మడం ద్వారా వచ్చే లాభాన్ని మూలధన లాభం అంటారు. ఈ లాభాలను ఆస్తిని అట్టిపెట్టుకొనే (హోల్డింగ్) సమయాన్ని బట్టి స్వల్పకాలిక మూలధన లాభాలు, దీర్ఘకాలిక మూలధన లాభాలుగా వర్గీకరిస్తారు. ఒక వ్యక్తి 24 నెలల కంటే తక్కువ సమయం ఆస్తిని కలిగి ఉండి, ఆ ఆస్తిని అమ్మితే వచ్చే లాభాలను కింద పరిగణిస్తారు. పన్ను శ్లాబ్ ఆధారంగా ఐటీ శాఖ పన్ను విధిస్తుంది. 24 నెలలకు పైగా ఆస్తిని కలిగి ఉండి, ఆ ఆస్తి అమ్మకంపై ఆర్జించిన లాభంపై 20% పన్ను చెల్లించాలి. అయితే, విషయంలో పన్ను చెల్లింపుదారుకు అనేక రాయితీలు వర్తిస్తాయి. ఆస్తి అమ్మకందారుడు ఆదాయపు పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కిందపై మూలధన పన్ను మినహాయింపులను పొందొచ్చు.

### సెక్షన్ 54 మినహాయింపు

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం.. ఇల్లు/స్థలం విక్రయించగా వచ్చిన మూలధన లాభాలను మరో ఇల్లు/స్థలంపై పెట్టుబడి పెట్టడం ద్వారా ఒక వ్యక్తి లేదా %ఎఖఫ్% పన్ను మినహాయింపును క్లెయిం చేయొచ్చు. మినహాయింపును క్లెయిం చేయడానికి పాత ఇంటిని విక్రయించిన 2 సంవత్సరాల్లోపు కొత్త ఇంటిని కొనుగోలు చేయాలి. లేదా 3 సంవత్సరాల వ్యవధిలో కొత్త ఇంటిని నిర్మించాలి. భారత్‌లో కొనుగోలు చేసిన/ నిర్మించిన ఇంటికి సంబంధించి మాత్రమే ఈ మినహాయింపు లభిస్తుంది. అయితే, దీర్ఘకాలిక మూలధన లాభం రూ.2 కోట్ల లోపు ఉన్నట్లయితే, పన్ను చెల్లింపుదారుడు (పైన పేర్కొన్న కాలపరిమితి లోపు) రెండు ప్రాపర్టీలను కొనుగోలు చేయొచ్చు. అయితే, ఈ అవకాశం అతడికి జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఉంటుంది. ఆస్తి నివాస యోగ్యంగా ఉండాలి. పరిధిలోకి రావాలి.

### కొత్త ఆస్తిపై లాక్-ఇన్ పీరియడ్


మీరు పాత ఆస్తిని విక్రయించిన తర్వాత కొత్త ఇంటిని కోనుగోలు చేయడం/ నిర్మించడంపై మినహాయింపును క్లెయిం చేసినట్లయితే.. మీరు ఆ ప్రాపర్టీని 3 సంవత్సరాల వరకు విక్రయించకూడదు. అంటే కొత్త ప్రాపర్టీ 3 సంవత్సరాల లాక్-ఇన్‌కు లోబడి ఉంటుంది. అలా కాకుండా 3 సంవత్సరాల్లోపు దాన్ని విక్రయిస్తే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం మీరు పొందిన పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని ఐటీ శాఖ ఉపసంహరించుకుంటుంది. అంతేగాక, కొత్త ఆస్తి అమ్మకంపై కూడా కింద పన్ను విధిస్తారు. ఆస్తిని విక్రయించిన అమ్మకందారుడు 6 నెలల్లోపు ఆ డబ్బును నిర్దిష్ట బాండ్లపై పెట్టుబడి పెట్టి సెక్షన్ 54 కింద మినహాయింపు పొందొచ్చు.

ప్రాపర్టీ అమ్మకంపై నుంచి మినహాయింపు పొందేందుకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ బాండ్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బాండ్లు, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కొర్పొరేషన్ లిమిటెడ్ బాండ్లలో గరిష్ఠ మొత్తం రూ.50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. ఈ బాండ్లపై 5 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. ఏడాదికి 5.25% వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 54 ప్రకారం పన్ను మినహాయింపును పొందుతున్నవారు.. 5 సంవత్సరాల లోపు నగదుగా మార్చుకోవడానికి ఈ బాండ్లను ఉపసంహరిస్తే, మినహాయింపునకు లోబడి ఉన్న మూలధన లాభాలు పన్ను పరిధిలోకి వస్తాయి. నిర్దిష్ట కాలవ్యవధిలో పైన పేర్కొన్న పెట్టుబడులు పెట్టడం కొన్నిసార్లు సాధ్యం కాకపోవచ్చు. అటువంటి వారు ఇంటిని అమ్మగా వచ్చిన డబ్బును ఆ అసెస్‌మెంట్ సంవత్సరానికి పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లోని 'క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ స్కీమ్'లో జమ చేయొచ్చు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను ఫైల్ చేస్తున్నప్పుడు, ఉన్న మినహాయింపులను క్లెయిం చేయొచ్చు. అయితే, కాలవ్యవధి 2-3 ఏళ్లు మాత్రమే.

ఈ సమయం లోపు మరొక రెసిడెన్షియల్ ప్రాపర్టీలో లేదా అర్హత గల కంపెనీకి చెందిన ఈక్విటీ షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటే అవసరం మేరకు డిపాజిట్ చేసిన మొత్తాన్ని ఉపయగించుకోవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మీరు కాఫీ తాగినా పడుకుంటారా..? సైన్స్ చెప్పిన వింత నిజం తెలిస్తే అవాక్కే..



కాఫీ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఉదయం కాఫీ తాగకపోతే కొందరికీ రోజే గడవదు. కాఫీ ఇచ్చే రిలాక్స్ అంతా ఇంతా కాదని చాలా మంది అంటుంటారు. మరి కాఫీ తాగిన తర్వాత కొంతమంది యాక్టివ్‌గా ఉంటే మరికొంతమంది నిద్రపోతారు.. అలా ఎందుకనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. మనం చాలామందికి రోజు మొదలవ్వాలంటే ఒక కప్పు వేడి వేడి కాఫీ కావాలి. కానీ కాఫీ తాగిన తర్వాత కొందరికి చాలా యాక్టివ్‌గా అనిపిస్తుంది. ఇంకొందరికి మాత్రం నిద్ర రావడం.. లేదా గుండె దడ వస్తుంది. ఎందుకిలా జరుగుతుంది..? దీనికి కారణం మన శరీర తత్వం ఒక్కటే కాదు మన జన్యువులు కూడా అని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల డాక్టర్ విశాఖ అనే ఈ ఆసక్తికరమైన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. మన శరీరంలో %ఙూ1ూా%2 అనే ఒక జీన్ ఉంటుంది. ఈ జీన్ మనం తాగిన కాఫీలోని కెఫిన్‌ను ఎంత వేగంగా అరిగించుకుంటుందో నిర్ణయిస్తుంది. ఈ జన్యువు రెండు రకాలుగా పనిచేస్తుంది: వేగంగా అరిగించుకునేవారు : ఈ రకం జీన్ ఉన్నవారు కాఫీని చాలా త్వరగా అరిగించుకుంటారు. మీరు కాఫీ తాగిన వెంటనే ఉత్సాహంగా అనిపిస్తుంది, కానీ ఆ ప్రభావం ఎక్కువసేపు ఉండదు. త్వరగా మళ్ళీ అలసిపోవచ్చు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయి. నెమ్మదిగా అరిగించుకునేవారు: ఈ రకం జీన్ ఉన్నవారికి కెఫిన్ ప్రభావం ఎక్కువసేపు ఉంటుంది. కాఫీ తాగితే గంటల తరబడి చురుకుగా ఉంటారు. అయితే గుండె దడ, ఆందోళన, రాత్రి నిద్ర పట్టకపోవడం లాంటి ఇబ్బందులు రావచ్చు. డాక్టర్ విశాఖ చెప్పినట్లు, "కొంతమంది ఎన్ని కప్పులు కాఫీ తాగినా వెంటనే నిద్రపోగలరు. మరికొందరికి ఒక కప్పు తాగినా నిద్ర రాదు. ఈ తేడా మన జీన్స్‌లో ఉంది." మీ శరీరం కాఫీకి ఎలా స్పందిస్తుందో తెలుసుకుని, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. తక్కువగా తాగండి: కాఫీ ఎక్కువగా తాగకుండా చూసుకోండి. పడుకునే ముందు వద్దు: పడుకోవడానికి కనీసం 12 గంటల ముందు కాఫీ తాగడం మానేయండి. నీరు ఎక్కువగా తాగండి: కాఫీ తాగిన తర్వాత ఎక్కువ నీళ్లు తాగడం మంచిది. మీకు ఏ రకం జీన్ ఉందో తెలుసుకోవాలంటే జన్యు పరీక్ష కూడా చేయించుకోవచ్చు. మీ శరీరం కాఫీని ఎలా తీసుకుంటుందో అర్థం చేసుకోవడం వల్ల మీ ఆరోగ్యం, నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరచుకోవచ్చు. కాబట్టి మరోసారి కాఫీ తాగే ముందు మీ శరీర తత్వాన్ని కూడా ఒకసారి గుర్తు చేసుకోండి..

## శిలాజిత్‌ను వాడుతున్నారా?.. ఈ మూడు తప్పులను అస్సలు చేయకండి!

శిలాజిత్ అనేది మనలోని బలాన్ని పెచేందుకు, కండరాల బలానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. జిమ్ వెళ్లే చాలా మంది దీన్ని ఎక్కువగా వాడుతుంటారు. కానీ దీన్ని సరైన పరిమాణం, సరైన క్రమంలో ఉపయోగించకపోతే.. దీని ప్రయోజనాలను అస్సలూ పొందలేరు. ఈ విషయం తెలియక చాలా మంది కొన్ని రోజులు వాడిన తర్వాత ఎలాంటి ప్రయోజనాలు లేవని అనుకుంటారు. కాబట్టి దీనిని తీసుకునేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదంలో, శిలాజిత్‌ను "రసాయన" అని పిలుస్తారు, అంటే శరీరానికి శక్తివంతమైన టానిక్ అని అర్థం. ఇందులో ఫుల్విక్ ఆమ్లం, 80కి పైగా ఖనిజాలు ఉంటాయి, ఇవి మీ శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తాయి. అలాగే ఇది అలసటను తగ్గిస్తుంది, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో పాటు మీ ఎముకలు, కీళ్లను బలపరుస్తుంది. దీన్ని వాడడం వల్ల త్వరగా వృద్యాప్యం కూడా రాదు. అయితే, చాలా మంది దీనిని కొన్ని రోజులు వాడి ప్రయోజనం లేదని మానేస్తున్నారు. కానీ శిలాజిత్ తీసుకునేటప్పుడు ప్రజలు చేసే కొన్ని సాధారణ తప్పుల వల్ల వారు దాని ప్రయోజనాలను పొందట్లేదనే విషయం వారికి తెలియదు. కాబట్టి శిలాజిత్‌ను తీసుకునేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఒకసారి చూద్దాం సరైన క్వాంటిటీలో తీసుకోకపోవడం : చాలా మంది త్వరగా బలం రావాలని శిలాజిత్‌ను ఎక్కువ మోతాదులు తీసుకుంటారు.

కొన్నిసార్లు వాటిని తీసుకోవడం కూడా మర్చిపోతారు. ఇలా దీన్ని కరెక్ట్ డైట్‌లో తీసుకోకపోవడం వల్ల దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఇలా దాన్ని తప్పుగా వినియోగించడం వల్ల డబ్బు, సమయం రెండే వేస్ట్ అవుతాయి. కాబట్టి దీన్ని సరైన క్వాంటిటీలో రోజుకు 300 నుండి 500 %ఎస్త్ర% తీసుకుంటే సరిపోతుంది. అది కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇలా చేస్తే మీరు దాని ప్రయోజనాలను పొందుతారు. తప్పుడు పదార్థాలతో తీసుకోవడం: కొంతమంది షిలాజిత్‌ను టీ, కాఫీ లేదా ఆల్కహాల్‌తో కలిపి తీసుకుంటారు. ఇలాంటి పదార్థాలు శిలాజిత్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని వల్ల మీరు దాని ప్రయోజనాలను పొందలేరు. కాబట్టి దాని లక్షణాలను పెంచడానికి మీరు శిలాజిత్‌ను పాలు, గోరువెచ్చని నీరు లేదా తేనెతో తీసుకోవాలి. ఓపిక లేకపోవడం : శిలాజిత్ అనే తక్షణమే ప్రయోజనాలను అందించేది కాదు. దీనికి కనీసం 6 నుండి 8 వారాల పాటు క్రమం తప్పకుండా వాడితే అప్పుడు మీలో రిజల్ట్ కనిపిస్తాయి. కొన్నిసార్లు, మెదడు, రోగనిరోధక శక్తి లేదా వృద్ధాప్య వ్యతిరేక ప్రభావాలను చూడటానికి 3 నుండి 4 నెలలు సమయం కూడా పట్టవచ్చు. కాబట్టి మీరు దీని ప్రయోజనాలను పొందాలంటే ఓర్పుతో వేచిచూడాల్సి ఉంటుంది. కాబట్టి, శిలాజిత్ పూర్తి ప్రయోజనాలను పొందడానికి, సరైన మోతాదు, సరైన పద్ధతి, ఓపిక అనేది చాలా అవసరం. మరో విషయం ఏమిటంటే మార్కెట్లో ఇప్పుడు చాలా రకాల శిలాజిత్‌లు అందుబాలో ఉన్నాయి. కాబట్టి మీరు కొనుగోలు చేసేప్పుడు అది స్వచ్ఛమైందా, లేదా అనేది కచ్చితంగా తెలుసుకోండి.



## స్థానిక ఎన్నికలలో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలి.



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 30: స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్ లు గా సిపిఐ బలపర్చిన అభ్యరులను గెలిపించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మం గళవారం జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటాలు చేస్తుందని, ప్రజా సమస్యలకు పరిష్కారం లబించాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపిం చుకోవాల్సిన అవశ్యకత గురించి తెలిపారు. సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్, పసుల డానేలు, ముప్పు ఎల్లయ్య, దామెర అబ్బయ్య, గుండ్ల మురళి, తూడి శ్రీనివాస్, పండుగ మల్లేష్, బిర్రు నాగేశ్వర రావు, మడికంటి సోమన్న, బిక్షపతి, అంజయ్య, ప్రవీణ్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మండేలగూడెంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 30: మండలంలోని మండేలగూడెంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆకర్షణీయంగాతీర్చిదిద్దిన 20 ఉత్తమ బతుకమ్మలకు చెందిన మహిళలకు ఇదే గ్రామానికి చెందిన పొన్నాల నాగరాజు సోమవారం రాత్రి బహుమతులుగా చీరెలతో పాటు షీల్డులు అందజేసి సత్కరించారు. గత 10 సంవత్సరాల నుండి నాగరాజు ఉత్తమ బతుకవ ్మలకు బహుమతులను అందజేస్తున్నారు. ఉత్తమ బతుకమ్మ ఎంపికలో ప్రథమ బహుమతులను మడికంటి అరుణ, గాదె హరిత. పుప్పాల రమాదేవి.బొనాసి అరుణ, పల్లపు పద్మకు, ద్వితీయ బహుమతులను డ్యాగల స్వప్న, గాదె సిద్దెంకి వసంత, చిలుపూరి కావేరి, లాస్యకు, తృతీయ మహుమతులను బోయిని కవిత, నీల బాలమణి. ఆకుల చంద్రకళ, గాదె కవిత, వాణి, అంజమ్మలకు, ఉత్తమ బతుకమ్మ పాటల గాయకులుగా కొట్టే వెంకటమ్మ. డ్యాగల మల్లమ్మ, గణిపాక యాదలక్ష్మి. మద్దెల బాలమణిలకు బహుమతులుగా చీరలు, షీ ల్డ్ లను అందజేశారు.

## ఆకట్టుకున్న కల్వచర్ల బతుకమ్మ మెగా లక్కీడ్రా



రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్:

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా కల్వచర్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని సహకారంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బతుకమ్మ పేర్చిన ప్రతి మహిళకు ఉచిత లక్కీ డ్రా కూపన్లు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు మొదటి బహుమతిగా ఒక గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, రెండవ బహుమతిగా అర గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, మూడవ బహుమతిగా ఒక తులం వెండి బతుకమ్మను ఏర్పాటు చేశారు. విజేతలను దసరా రోజున కల్వచర్ల వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారు. క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మహిళలు ప్రతి పండుగలో ఆనందం, జీవం తీసుకువస్తారని, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ప్రతిభ, భక్తి, ఆనందానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా లయన్స్ క్లబ్ ముందుకు తీసుకువెళుందని తెలిపారు. మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు అద్దం పట్టే అద్భుతమైన పండుగ అని, ఇటువంటి కార్యక్రమాలకు సంస్థలు ముందుకు రావడం గ్రామానికి గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## దుర్గామాత దగ్గర ప్రత్యేక పూజలు,మహా అన్నదానం

• జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని కొత్తపెల్లి ఏరియాలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మత దగ్గర ప్రత్యేక పూజలు చేసి మహానదాన కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దేశిని స్వప్న కోటి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న కోటి మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ బొద్దుల అరుణ రవీందర్, ఎలగందుల శ్రీహరి స్వరూప, పిట్టల శ్వేత రమేష్, దేశిని రాధా సదానందం, భక్తులు, మర్రి మల్లికార్జున్, ఉడుత వెంకటేష్, అఖిల్, ఖలీల్, యువశక్తి యూత్ నాయకులు మారుతి రెడ్డి, వినోద్ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలను సందర్శించి పూజలు చేసిన ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ ఏరియాల్లో ఉన్న ఉత్సవ మండపాలను ఎమ్మెల్యే సందర్శిస్తున్నారు. మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం ఏ పవర్ హౌస్ లో జై దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఎన్ టి పి సి పరిధిలో ఏర్పాటు చేసిన బ్రదర్స్ యూత్, త్రిశూల్ యూత్, హిందూ వాహిని, భవాని యూత్, హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో దుర్గా మాత మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అసిఫ్ పాషా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు. .



## ఎన్టిపిసి పునరుత్పాదక శక్తి సామర్థ్యానికి మరో బలమైన అడుగు..

### 83,888 మెగావాట్లకు చేరిన ఎన్టిపిసి

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ విద్యుత్ సంస్థ (ఎన్టిపిసి) తన పునరుత్పాదక శక్తి విస్తరణలో భాగంగా 192 మెగావాట్ల సౌర సామర్థ్యాన్ని, 9.9 మెగావాట్ల పవన సామర్థ్యాన్ని కొత్తగా జోడించింది. దీంతో సంస్థ స్థాపిత సామర్థ్యం మరోసారి పెరిగింది.రాజస్థాన్‌లోని నోఖ్ సౌర ప్రాజెక్టులో 167 మెగావాట్లు, గుజరాత్‌లోని భుజ్‌లో 25 మెగావాట్ల సౌర యూనిట్లు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. అదనంగా భుజ్ ప్రాంతంలో 9.9 మెగావాట్ల పవన విద్యుత్ యూనిట్ గ్రిడ్‌కి అనుసంధానం అయ్యింది. ఈ ప్రాజెక్టులు ఎన్టిపిసి అనుబంధ సంస్థ ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో, ఆయనా పునరుత్పాదక శక్తి అనుబంధ సంస్థ ద్వారా అమలు చేయబడ్డాయి.ఈ కొత్త సామర్థ్యాలతో ఎన్టిపిసికి స్వతంత్ర ప్రాతిపదికన స్థాపిత సామర్థ్యం 60,705 మెగావాట్లు, గుంపు ప్రాతిపదికన 83,888 మెగావాట్లకు చేరింది. సెప్టెంబర్ లో తండాలోని 440 మెగావాట్ల నాలుగు యూనిట్లు శాశ్వతంగా మూసివేశారు. దీంతో మళ్లి స్థాపిత సామర్థ్యం తగ్గింది. 82900 ఉండే సామర్థ్యం మళ్లీ ఈ నెల రోజుల్లోనే వివిధ సౌర పవన థర్మల్ విద్యుత్ యూనిట్లు ప్రారంభం కావడంతో 84 వేల మెగావాట్ల చేరువకు వచ్చింది. ఇదే సమయంలో ఎన్టిపిసి



గ్రీన్ ఎనర్జీ మొత్తం స్థాపిత సామర్థ్యం 7,407.47 మెగావాట్లకు పెరిగింది. ఇటీవల కర్ణాటకలోని పావగడ సౌర పార్క్‌లో 500 మెగావాట్ల ప్రాజెక్టులో భాగంగా 100 మెగావాట్లు ప్రారంభించడం కూడా ఈ విస్తరణలో భాగమే.అయితే మరోవైపు, ఉత్తరప్రదేశ్‌లోని తాండా తాప విద్యుత్ ప్రాజెక్ట్‌లో 110 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు (మొత్తం 440 మెగావాట్లు) సెప్టెంబర్ 1, 2025 నుండి శాశ్వతంగా మూసివేయబడ్డాయి. స్టేజ్%-×%గా పిలువబడే ఈ యూనిట్లు పాత సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తుండటంతో, పర్యావరణ కారణాలు మరియు ఆర్థిక భారం దృష్ట్యా వీటి ఆపరేషన్లు నిలిపివేయబడ్డాయి.

తాండా ప్రాజెక్ట్‌లో ఈ తగ్గుదల ఉన్నప్పటికీ, కొత్త సౌర, పవన యూనిట్ల ప్రారంభంతో ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం మళ్లీ పెరిగింది. పచ్చ శక్తి విస్తరణపై దృష్టి సారించిన ఎన్టిపిసి, భవిష్యత్తులో మరిన్ని సౌర, పవన ప్రాజెక్టులను కమిషన్ చేస్తూ దేశ శక్తి రంగంలో తన ఆధిపత్యాన్ని కొనసాగించనుంది.

## కుటుంబ విలువల పరిరక్షణకు హిందువులు నడుం బిగించాలి

కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్:కుటుంబ విలువల పరిరక్షణకు ప్రతి హిందువు నడుము బిగించాలని పుట్ట సదయ్య అన్నారు ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మిర్జంపేటశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మీర్జంపేట గ్రామంలోని రామాలయంలో విజయదశమి ఉత్సవం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న పుట్ట సదయ్య జిల్లా సేవా ప్రముఖ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్దంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. వ్యక్తిత్వ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమని ఆయన వివరించారు.ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాయకరావు నాగరాజు జిల్లా సహ కార్యవాహ మామిడి హరీష్ ఉల్లి హరీష్ మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి ఉయ్యాల శ్రీధర్ ఉయ్యాల నరేష్ మామిడి రాజ్ కుమార్ గొర్రె ఉదయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల అస్తిత్వ సమస్య !



హైదరాబాద్,సెప్టెంబర్30 అక్షరం న్యూస్:

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు.. పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళు ్ళగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి.

## కాల్వ శ్రీరాంపూర్ యువకుడికి గ్రూప్ 2 ఉద్యోగం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 30 అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం గ్రూప్ 2 ఫలితాలను విడుదల చేసిన విషయం తెలిసిందే మండల కేంద్రానికి చెందిన బంగారి కిరణ్ ఇటీవల వెలువడిన ఫలితాల్లో గ్రూప్ 2 ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు కిరణ్ పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి బాసర ఐఐఐటి లో బిటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంటెక్ పూర్తి చేసి,సివిల్స్ ప్రిపేర్ అవుతున్న క్రమంలో వరుసగా గ్రూప్ 4 ,3, 2 ఉద్యోగాలు సాధించడం జరిగింది ప్రస్తుతం గ్రూప్ 4 లో జూనియర్ అకౌంటెంట్ గా పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో ట్రెజరీ గా పనిచేస్తున్నారు. ఆదివారం వెలువడిన గ్రూప్ 2 ఫలితాల లో అసిస్టెంట్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం సాధించడం జరిగింది

## ఎన్ టి పి సి లో పదవీ విరమణ పొందిన అధికారికి ఘనంగా వీడ్కోలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరంన్యూస్ ఎన్టీపీసీలో ఉద్యోగ పని చేస్తూ సంవత్సరం క్రితం అధికారి పదోన్నతి సాధించిన జి సత్యనారాయణ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారం ఎన్ టి పి సి ఏ కో పార్కులో మొక్కలు నాటారు. అనంతరం ఏ డి యం బిల్డింగ్ లో ఘనంగా సత్కరించారు. ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్కుమార్ సమంత సత్యనారాయణ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఈడీ మాట్లాడుతూ సత్యనారాయణ సేవలను కొనియాడారు. కార్మికునిగా ఉద్యోగంలోకి ఎక్కి అధికారిగా పదవి విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ ప్రాజెక్టులో సత్యనారాయణకు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున వీడ్కోలు పలికారు. గజమాలతో సత్కరించి వాహనంపై ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజీఎం విజయ్ కుమార్ సిద్దర్, అధికారులు గుర్తింపునియన్ నాయకుడు సాగర్ రాజు ఉపేందర్ కొలను వెంకటరెడ్డి బండారి కనకయ్య రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు.

## హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

### డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

వాషింగ్టన్,సెప్టెంబర్30 హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చునేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు.

## అమ్మ ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఓదెల మండలంలో పిట్టల ఎల్లయ్య పల్లె ఓదెల గ్రామంలో ఒర్రెగడ్డ మరియు జగదంబ సెంటర్ శివాలయం లో దుర్గదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. అమ్మవారి దర్శనాలకు వచ్చిన ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానం చేశారు అనంతరం మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య కుటుంబ సభ్యులు అన్నదాన చేశారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అమ్మవారి యొక్క అనుగ్రహం ప్రజలపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. మాజీ ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి గుండ్లపల్లి మాజీ సర్పంచ్ ముప్పాల శంకర్. కనగర్తి మాజీ ఎంపిటిసి సొప్పరి సారమ్మ రాజయ్య ముదిరాజ్ ఓదెల మాజీ ఎంపీటీసీ బోడ కుంటి శంకర్ పిట్టల ఎల్లయ్యపల్లి మాజీ సర్పంచ్ పిట్టల రవికుమార్ రెడ్డి రజనీకాంత్ గడిగొప్పుల సంతోష్. తీర్థాల వీరన్న. చింతం కుమారస్వామి దొమ్మటి సదానందం తో పాటు మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## నన్ను బలిపశువును చేశారు

### దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత



చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్ర కీలాద్రిపై దుర్గమ్మ ను దర్శించు కున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు.. ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..

## బెట్టింగ్ యాప్‌ల కేసు

### ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు



సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.



# సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

### ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్



ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి

### సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷–లకైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా



చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గాయకుడు రామకృష్ణ గానయాత్ర...

మహానటుడు నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు , ఆయన గురుసమానులు దుక్కిపాటి మధుసూదనరావు తమ 'అన్నపూర్ణ పిక్చర్స్' నిర్మించిన చిత్రాల ద్వారా పలువురిని చిత్రసీమకు పరిచయం చేశారు. వారిలో కె. విశ్వనాథ్ వంటి దర్శకులు, దాశరథి, గొల్లపూడి వంటి రచయితలు ఉన్నారు. గాయకుల్లో వి. రామకృష్ణ ప్రత్యేక స్థానం ఆక్రమించారు. ఘంటసాల ఉండగానే ఆయన గాత్రాన్ని అనుకరిస్తూ పలు వేదికలపై రామకృష్ణ తన గాన ప్రతిభను చాటుకున్నారు. మధురగాయని పి. సుశీల అక్క కుమారుడే రామకృష్ణ. అందువల్ల ఆమె ప్రోత్సాహంతో అన్నపూర్ణ పిక్చర్స్ నిర్మించిన 'విచిత్రబంధం' సినిమాలో రామకృష్ణకు తొలిసారి గాయకునిగా అవకాశం లభించింది. ఇందులో ఏయన్నార్ కు 'చిక్కావు చేతిలో చిలకమ్మా...' అంటూ సాగే టీజింగ్ సాంగ్ ను గానం చేశారు రామకృష్ణ. ఏయన్నార్ అభినయానికి తగ్గట్టుగా రామకృష్ణ గళం ఉందని ఎందరో ప్రశంసించారు. ఆ సందర్భంలోనే ఏయన్నార్ తో గాయకుడు రామకృష్ణ తీయించుకున్న ఛాయాచిత్రమిది. ఘంటసాల తరువాత ఎవరు అన్న ప్రశ్న ఉదయించినప్పుడు చాలామంది తెలుగు సినిమాజనం రామకృష్ణనే సమాధానంగా ఎంచుకున్నారు. అలా యన్టీఆర్, ఏయన్నార్, శోభన్ బాబు, కృష్ణంరాజు కూడా రామకృష్ణ గానంతో సాగారు. కృష్ణ మాత్రం ఎక్కువగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటతోనే పయనించారు. పద్యాలు పాడడంలో రామకృష్ణలో ఘంటసాల బాణీని చూశారు యన్టీఆర్ (%చీ=%). అందువల్లే తన ప్రతిష్ఠాత్మక చిత్రం 'దానవీరశూర కర్ణ'లో కృష్ణుని రాయబారం పద్యాలను రామకృష్ణ చేతనే ఆలపింప చేశారు. రామకృష్ణ చలాకీ పాటలు, స్పీడున్న సాంగ్స్ పాడలేరనే పేరు వచ్చింది. అలా మెల్లగా బాలు అందరు హీరోలకు తన గానచాతుర్యంతో అలరిస్తూ సాగారు. రామకృష్ణ మెల్లగా మసకబారిపోయారు. ఏదో ప్రత్యేక గీతాల్లోనే రామకృష్ణ గానం వినిపించేది. అందరూ బాలు గానంతోనే సాగుతున్న సమయంలో యన్టీఆర్, తన 'శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర'లో బ్రహ్మంగారి తత్వాలను రామకృష్ణతోనే పాడించారు. ఆ సినిమా ఆడియో పెద్ద హిట్టయింది.

## బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన తిలక్ వర్మ

భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద ఫైనల్లో విజయంతో ఆసియా కప్ 2025 ట్రోఫీని సాధించింది. అయితే పహల్గాం ఉగ్రదాడి, పాక్ బోర్డు చర్యల ఫలితంగా పాకిస్తాన్ మంత్రి, ఏసీసీ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవాల్సి రావడంతో ఆసియా కప్ ట్రోఫీని భారత ఆటగాళ్లు నిరాకరించడం తెలిసిందే. అయితే ఫైనల్లో ఛేజింగ్ లో భారత్ తడబాటుకు లోను కాగా, కీలక సమయంలో బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన ప్లేయర్ తెలుగు తేజం తిలక్ వర్మ. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 147 పరుగులకు పరిమితం కాగా, ఛేజింగ్‌లో ఈసారి అభిషేక్ శర్మ త్వరగా ఔటయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వికెట్ చేజార్చుకోవడం, మరో కీలక ఆటగాడు శుభ్‌మన్ గిల్ సైతం ఔటయ్యాడు. దాంతో కేవలం 20 పరుగులకే భారత్ టపార్డర్ 3 కీలక వికెట్లు కోల్పోయింది. మరోవైపు గాయంతో కీలక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సైతం జట్టులో లేడు. మ్యాచ్ ఏమవుతుందా అని భారత అభిమానుల్లో, జట్టులోనూ కంగారు మొదలైంది. కానీ తీవ్రమైన ఒత్తిడిలో నిలబడి ఛేజింగ్‌ను పూర్తి చేశాడు తిలక్ శర్మ. 22 ఏళ్ల యువకుడు ఆసియా కప్ లాంటి ఫైనల్ మ్యాచులో ఒత్తిడిని జయించి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అసలే ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో జాగ్రత్తగా ఆడిన తిలక్ చివర్లో వేగం పెంచి షాట్స్ ఆడాడు. శివం దుబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్ మ్యాచ్ సూపర్ స్టార్ తిలక్ వర్మ గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ అందిస్తున్నాం. తిలక్ వర్మ పూర్తి పేరు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ. తిలక్ 2002 నవంబర్ 8న హైదరాబాద్‌లో జన్మించాడు. నాన్నది మేడ్చల్, కాగా అమ్మది భీమవరం అని ఓసారి తెలిపాడు. పేరుతో ఠాకూర్ అని చూసి వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చామని కొందరు అనుకోవచ్చు. కానీ తాత ముత్తాతల నుంచి కూడా తరతరలా నుంచి ఇక్కడే ఉంటున్నాం. తాను కూకట్‌పల్లిలో జన్మించగా.. తన తల్లిదండ్రులు సైతం నగరంలోనే పుట్టారని తెలిపాడు. తిలక్ వర్మకు అన్న ఉన్నాడు. తను బీటెక్ చేశాడు. అతడు బ్యాడ్మింటన్‌లో నేషనల్ లెవల్‌కు వెళ్లాడు. తండ్రి ఎలక్ట్రికల్ వర్క్ చేసేవారని తెలిపాడు. తెలంగాణ బిడ్డ ఇక్కడ అని కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఏపీకి చెందిన వ్యక్తి విజయాలు సాధిస్తే తెలంగాణ వాడు అయ్యాడా అని ట్రోల్ చేశారు. అయితే తాను తెలంగాణకు చెందిన వాడినని తిలక్ ఓ వీడియోలో స్పష్టం చేశాడు.తిలక్ వర్మ చిన్నతనంలో అతడికి తండ్రి క్రికెట్ కోచింగ్ ఇప్పించడంలో ఇబ్బంది పడ్డారు. కోచింగ్ ఖర్చులు భరించలేకపోయేవారు. టెన్నిస్ బంతితో ఆడుతున్న సమయంలో మొదటి కోచ్ సలాం బయాష్ తిలక్ ను గుర్తించాడు. తన వంతుగా ఆయన శిక్షణ ఖర్చులను భరించి, తిలక్ వర్మకు అవసరమైన కిట్ అందించారు. ఇంటి నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగంపల్లి అకాడమీకి కోచ్ తన స్కూటర్ మీద తీసుకెళ్లేవారు. మొదట్లో ఫాస్ట్ బౌలింగ్ వేసిన తిలక్‌ను కోచ్ స్పిన్ మీద ఫోకస్ చేయాలని సూచించారు.2018%–%19 సీజన్‌లో తిలక్ వర్మ హైదరాబాద్ తరపున ఫస్ట్–క్లాస్ అరంగేట్రం చేశాడు.

# తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

**వర్మ సంచలన వ్యాఖ్యలు**

కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం





చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.

# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?



ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్?లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్?గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్? సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచలనం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్?మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టును విక్రయించాలని మేనేజ్?మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్?లో ఛాంపియన్?గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్?లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు'ఎవరైతే ఈ ఫ్రాంచైజ్ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్?లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఇప్పుడు ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్?లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్?మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటీబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్?ఫ్యూజన్?లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజ్ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్?లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్?లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్?లో ఛాంపియన్?గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజ్ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.

# టీమ్ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్?!

రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్? కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్? ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్? ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్? చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్? చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల వ్యవధిలో? ఉన్న ఈ వీడియో టీమ్ఇండియా ఫ్యాన్స్?కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన థ్రైల్? హుడ్? ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్ల మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానులు కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్?కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళల పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్? చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు? ఎక్కడ? జరగనుందో తెలుసుకుందాం! భారత్-శ్రీలంక మ్యాచ్?తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

ఆ తర్వాత రెండో మ్యాచ్?లోనే పాకిస్థాన్?తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్? శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్?తో మ్యాచ్? ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్?గా ఆసియా కప్?లో కాంట్రవర్సీ నేపథ్యంలో



అమ్మాయిల మ్యాచ్?పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్? కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఆసియా కప్?లో పాక్ ప్లేయర్లకు టీమ్ఇండియా ఆటగాళ్లు షేక్?హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా? అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్?హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉందాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడుసార్లు పాక్?తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్ ఉండడంతో క్రికెట్? అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

భారత మహిళల జట్టు

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తికా భాటియా, రేణుకా సింగ్ ఠాకూర్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్

## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

## మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

## గాయం నుంచి కోలుకోని పాండ్య

**ఆసీస్ పర్యటనకు అనుమానమే..!?**

వచ్చే నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ వైట్-బాల్ క్రికెట్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టుకు కీలకమైన ఆస్తిగా ఉండేవాడు. అయితే, ఇప్పుడు అతను భారత జట్టు నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతను లేకుండానే టీమిండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంటుంది. భారత ఆల్ రౌండర్ తన గాయం నుంచి కోలుకోలేదని, ఈ క్రమంలోనే 2025 ఆసియా కప్ ఫైనల్‌లో ఆడకుండా డగౌట్‌లో ఉన్న సంగతి తెలిసిందే.శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా గాయం గురించి వార్తలు వచ్చాయి. అతనికి ఎడమ క్వాడ్రిసెప్స్ గాయం, తొడ కండరాల గాయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆసియా కప్ సందర్భంగా వ్యాఖ్యాతగా పనిచేస్తున్న రవిశాస్త్రి పాండ్యా గాయం గురించి సమాచారం అందించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609